# రూబీ

**- పద్మలత జయరాం**

**శీతాకాలపు చలిని తట్టుకోలేనంటూ సూర్యుడు సాయంత్రం ఆరున్నర కాకుండానే తోక ముడిచి పారిపోయాడు. నేనున్నా, నా ఒడిలో తల దాచుకో అంటూ, ఆకాశం నల్లటి చీర కొంగును సవరించుకుంటూ చలిగాలిని గుండెలో ఇముడ్చుకుంది. వెన్నులోంచి నెట్టుకొస్తున్న వణుకును స్వెట్టర్లు సైతం ఆపలేకపోవడంతో ఇంటిదారి పట్టిన జనం నడకని పరుగులుగా మార్చి పరిగెడుతున్నారు.**

రాని బస్సును తిట్టుకుంటూ, చేతుల్ని గుండె దగ్గరగా చేర్చి ఆత్రంగా ఎదురు చూస్తున్నారు ఉద్యోగినులు. పసికూనలని, చలినుంచి కాపాడటం కోసం తమ ఒంటిమీదనున్న చీరల్ని కప్పి మరింత హత్తుకుంటున్నారు గూడూ, నీడా లేని అభాగినులు. చలి, చలి, చలి. పెద్దపులిలా భయపెడుతోంది. డిసెంబర్ ఆఖరు వారం కావడం చేత శీతల పవనాలు హైదరాబాద్ మొత్తం కమ్మేశాయి.

లూనా హారన్ వినిపించగానే గుర్తు పట్టేసింది రూబీ, వచ్చింది నూరజ్ అని. చుట్టూ మూగిన జనాన్ని పక్కకు నెట్టి వాళ్ల మధ్యలోంచే చేయి ఊపింది చిరునవ్వు నవ్వుతూ. లూనా స్టాండు వేసి దగ్గరగా వచ్చాడు నూరజ్. చకచకా కస్టమర్లని పంపించి స్వెట్టర్లు మడత పెడుతూ అడిగింది- "ఏం బాబూజీ, ఈ రోజు ఇంత ఆలస్యం? ఇంటి దగ్గర మీ మాజీ గాభరాపడరూ? వెళ్లేసరికే ఎనిమిది దాటుతుందేమో!"

"మరేం ఫర్వాలేదు కానీ, అలా కామత్‌కి వెళ్లి కాఫీ తాగి వద్దాం రారాదూ" అన్నాడు నూరజ్. మొదట సంశయించినా తర్వాత పక్క స్టాల్‌లోని 'అనిరుధ్'ని కొంచెం నా కస్టమర్లని కూడా చూస్కో అని పురమాయించి నూరజ్ వెనకాల లూనామీద బయల్దేరింది.

★ ★ ★

రూబీ- పేరుకు తగ్గట్టు నిజంగా రూబీయే. అవడానికి నేపాలీనే అయినా మిగిలిన నేపాలీ అమ్మాయిల కంటే భిన్నమైన రూపు . ఆమెది.

సాధారణంగా నేపాలీల కళ్లు చిన్నవిగా ఉండి, ముక్కు కొనదేలి ఉండకుండా కాస్తంత చట్టిముక్కులా ఉంటుంది. ఆకారం కూడా చిన్నదిగానే ఉంటుంది. కానీ 'రూబీ' మాత్రం ఆ కోవలోకి రాదు. కొనదేలిన ముక్కు, తీరుగా ఉండే చురుకైన కళ్లు, పాలమీగడతో పోటీపడే ముఖ వర్చస్సు ఆమె సొంతం. జుట్టు ముఖంమీద పడకుండా ఒత్తయిన జుట్టుని రంగురంగుల రబ్బర్ బ్యాండ్లతో బిగించేసి, పోనీ టెయిల్‌లోని అందాన్ని వివరిస్తున్నట్లు ఉంటుంది. గాజుల్లాంటి రింగులు చెవుల నుంచి భుజాలదాకా వేలాడుతుంటే రూబీ అందం వర్ణించడం ఎవరికి తరం? 'కోఠీ'లోని స్వెట్టర్ల స్టాల్‌లో రూబీ నిలబడితే మిగతా స్టాల్స్‌లోని గిరాకీ అంతా రూబీకే ఆటోమేటిక్‌గా వచ్చేస్తుంది. అందుకే కాబోలు, స్వెట్టర్లు అమ్మేవాళ్లు వారానికి ఓసారి స్టాల్స్‌ని ఒకచోట నుంచి మరోచోటకి మారుస్తూ ఉంటారు. అమ్మే దుస్తులు, ధరలు ఒకటే అయినా, ప్రదేశాన్ని బట్టి జనాకర్షణ ఉంటుంది కదా! లాభం అందరికీ రావాలనే ఉన్నతమైన ఆశయం అందరిలోనూ ఉంటే ఈ దేశంలో బీదరికం ఎప్పుడో రూపు మాసిపోయి ఉండేది. సాధారణంగా చలికాలంలో తప్ప ఏడాదిలో మిగతా భాగం అంతా దాదాపు ఖాళీగానే ఉంటాయి స్వెట్టర్ల స్టాల్స్.

అసలు రూబీకి నూరజ్‌తో పరిచయం చాలా తమాషాగా జరిగింది. ఆ రోజు రోజులాగే స్టాలులో నిల్చుని బేరాలు చూసుకుంటున్న రూబీ నూరజ్ ఎంచుకున్న లేత గులాబీ రంగుమీద ఎంబ్రాయిడరీ ఉన్న లేడీస్ స్వెట్టరు ఖరీదు అడగగానే 'నూట తొంభై' అంది. 'అంత ఖరీదా? తొంభై కన్నా ఎక్కువ చేయదు' అన్నాడు నూరజ్. 'ఏం సార్. ఇండియాలో బ్రతకడానికి వచ్చామే కాని, ఇండియన్స్‌ను దోచుకోవడానికి రాలేదు. నచ్చితే చెప్పండి. మీకు కాబట్టి నూట డెబ్బైకి ఇస్తాను. "లేదు లేదు, నూట ఇరవై ఇస్తా. ఇస్తానంటే సరే, లేకుంటే మరోచోట..." బెదిరిస్తూ అన్నాడు నూరజ్.

ఎలాగైతేనేం నూటయాభైకి బేరం కుదిరింది. ప్యాక్ చేసి ఇస్తూ రంగు నచ్చకపోతే తీసుకురండి సార్. ఎక్స్ఛేంజి చేస్కోండి అంది రూబీ మృదువుగా. ఆమె మాట తీరు, తెలివి నూరజ్‌కి చాలా నచ్చాయి. అంతే కాక అదేరకంది మరో స్వెట్టరు తెమ్మని నూరజ్ అక్క ప్రియాంక అడగడంతో మళ్లీ రూబీని కలవడం జరిగింది.



వచ్చాడు. అందం, మంచితనం, అన్నిటికన్నా ఎక్కువగా నిజాయితీ ఉన్న రూబీలో తన అర్ధాంగికి కావాల్సిన లక్షణాలన్నీ కనిపించాయి. ఎట్టి పరిస్థితులలోనూ, 'రూబీ' కాదంటుందని ఊహించలేదు నూరజ్. ఒక పెళ్ళయిన అమ్మాయిని, తన భార్యగా ఊహించుకున్నందుకు గిల్టీగా ఫీలయ్యాడు.

'అయాం సారీ, రూబీ నేను నిన్ను నిజంగానే అర్థం చేసుకోలేకపోయాను. కానీ ఒక్కటి గుర్తుంచుకో మనిద్దరం ఎప్పటికీ మంచి ఫ్రెండ్స్‌మే. ఒ.కే. అన్నాడు.

బ్యాగ్ లోంచీ చిన్న పర్స్‌ని బయటికి తీసి, అందులో భద్రంగా దాచిన ఒక కలర్ ఫోటో బయటి తీసింది రూబీ. దాన్ని నూరజ్‌కి అందించింది. అది రూబీ పెళ్ళి నాటి ఫోటో అని గుర్తు పట్టడానికి ఎక్కువ సమయం పట్టలేదు నూరజ్‌కి.

'బాబూజీ. నేను హైదరాబాద్ ఎందుకు వచ్చానో తెలుసా. నా భర్త కోసం.

'అదేమిటి' అర్థం కాలేదతనికి.

'అవును బాబూజీ, నేను వచ్చిన రెండేళ్ళ నుంచీ వెతుకుతున్నాను. ఆయన దాదాపు రెండున్నర ఏళ్ళ క్రితం హైదరాబాద్ వచ్చారు. ఇంటి దగ్గర పనీ, పాటా లేక ఊరికే తిరుగుతున్నారని మా అత్త, మామలూ, బావగారు విమర్శించారని, కోపం వచ్చి ఇంట్లో ఎవ్వరికీ, కనీసం నాకుకూడా చెప్పకుండా స్నేహితులతో కలిసి ఇక్కడికి వచ్చారు. అడ్రస్ కూడా ఎవ్వరికీ తెలియదు. నా తల్లీ, తండ్రితో సహా అందరూ నాకు మరో పెళ్ళి చేస్తామని గొడవ చేయడంతో ఆయన కోసం నేనూ ఇంట్లో చెప్పకుండా, నా దగ్గరఉన్న కొద్ది డబ్బుతో మా గ్రూపు వాళ్ళందరితో కలిసి ఇక్కడకు వచ్చాను. రావడమయితే వచ్చాను కానీ, ఎక్కడని వెతకను, ఎంతకని వెతకను. అప్పటికీ మా దేశం వాళ్ళు ఎవరైనా కనపడితే చాలు అందరికీ చెప్పాను. లాభం లేకపోయింది. బాబూజీ. స్త్రీకి భర్తను మించిన దైవం ఉందా మీరే చెప్పండి బాబూజీ, జాలి కలిగితే నా భర్తను వెతకడంతో నాకు సహాయం చేయండి'' కళ్ళలోని నీళ్ళు ముత్యాల లాగా నున్నని బుగ్గల మీది నుంచి జారిపోతున్నాయి. చాక్లెట్ పోగొట్టుకున్న పాపాయిలా అనిపించింది రూబీ, నూరజ్‌కి. ఫోటోని మరోసారి చూశాడు నూరజ్. 'ఇతను, ఇతను వీరూసింగ్ కదూ' అన్నాడు ఒక్కసారిగా.

అవును, ఆయన పేరు వీర్ బహదూర్‌సింగ్, మీకు తెలుసా బాబూజీ, నిజంగా ఈయన మీకు తెలుసా' ఆనందంతో ఉక్కిరిబిక్కిరవుతూ ప్రశ్నించింది.

''తెలును, ఇతను ఒకప్పుడు మా వైదేహీనగర్ కాలనీకి నైట్ వాచ్‌మెన్. కొన్నాళ్ళ క్రితం ఒక ఇంట్లో దొంగతనం జరుగుతున్న సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఆ బందిపోట్లను పోలీసులకు పట్టించాడు. అందుకు కృతజ్ఞతగా, మా కాలనీ కో-ఆపరేటివ్ స్టోర్స్‌ని పూర్తిగా ఇతని ఆధ్వర్యంలో ఉంచి ఉండటానికి ఒక చిన్న ఇల్లు కూడా కట్టించి ఇచ్చాం కాలనీ మెంబర్స్ అందరం కలిసి.''

'నిజమా! నిజంగా ఇది నిజమే కదూ బాబూజీ' ఆనంద బాష్పాల వెల్లువ, రూబీ నేత్రాల నుంచి.

బాబూజీ, నా భర్తను ఇక్కడికి తీసుకారాగలరా! ప్లీజ్' ఈ చిన్న సహాయం చేయండి, జీవితాంతం మీకు ఋణపడి ఉంటాను.

తప్పకుండా తీసుకువస్తాను. ఎప్పుడో కాదు. రేపే అంటూ కుర్చీలోంచి లేచాడు నూరజ్. పోగొట్టుకొన్న పెన్నిధి లభించినట్లుగా ఫీలయింది రూబీ. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భర్త సమాగమం తల్చుకొని, నోట మాట రానంత ఆనందంతో మౌనంగా వీడ్కోలు చెప్పింది.

ఆనందం అనుభవించడం కన్నా ఎదుటివారిలోని ఆనందాన్ని తిలకించడంలోని మాధుర్యాన్ని అనుభవిస్తూ వీరూసింగ్‌ని చూచినపుడు కలిగే రూబీ అనుభూతుల్ని వూహిస్తూ, ఆలోచనలకన్నా వేగంగా ముందుకు ఉరికించాడు లూనాని నూరజ్.

## మహనీయుల తుది పలుకులు

**నెపోలియన్:** ప్రపంచాన్ని గడగడలాడించిన మహాధినేత, మహానియంత నెపోలియన్. 1815లో వాటర్లూ యుద్ధంలో బ్రిటిష్ వారి చేతిలో చిత్తుగా ఓడిపోయాడు. అతనిని బందీగా పట్టుకుని సెయింట్ హెలీనా దీవికి తరలించి, అక్కడ బంధించి ఉంచారు. చివరికి అక్కడే నైరా



శ్యంతో కృంగిపోయి మరణించాడు. అతడు పలికిన చివరి మాటలు - ''నా పతనానికి ఎవరూ కారకులు కారు. నాకు పరమశత్రువు ఎవరో కాదు, నేనే. ఘోరమైన నా దుర్విధికీ, దారుణమైన నా పరాజయానికి నేనే కారణం.''

**గెథే:** జర్మనీ దేశపు మహాకవి గెథె. ఆయన మహాజ్ఞాని. ఆయనలోని ప్రతిభ బహుముఖాలుగా విస్తరించింది. ఆయన దర్శించిన మహాసత్యాన్ని 'డాక్టర్ ఫాస్ట్' అనే సాహిత్య కళాఖండంలో నిక్షిప్తం చేశాడు. ఆయన కలల్ని సంగీతమయంగా గానం చేసిన అమృత రచన అది. కాళిదాసు రాసిన 'శకుంతల' నాటకాన్ని ఆంగ్లానువాదంలో చదువుకొని మురిసిపోయి వీధిలోకి వెళ్లి నాట్యం చేసిన కవితా సహృదయుడు గెథె. మనిషి మనస్సు కావలి తీరాలలో అలౌకిక దృశ్యాలు, తేజోరేఖల్ని, సత్య సౌందర్యావిష్కరణలను వీక్షించిన దార్శనికుడాయన. ఆయన కవిత్వం మనల్ని అంతరాంతర జ్యోతిస్సీమల సరిహద్దులలోకి తీసుకుని వెళ్తుంది. గెథె చివరిసారిగా పలికిన మాటలు రెండే రెండు - ''మరింత వెలుగు''. గెథె ఎంతటి జ్ఞానపిపాసో ఈ రెండు మాటలు మనకి వివరిస్తాయి.

**శ్రీ అరవిందులు:** ఈ ఇరవై శతాబ్దంలో భారతదేశంలో [కలకత్తా] జన్మించి 40 సంవత్సరాలు మౌనంగా ఉండి మహాతపస్సు చేసి జగన్మాతను ప్రత్యక్షం చేసుకొని ఆమెనుండి పృథ్వీ వికాస మహాశక్తిని [సూపర్‌మైండ్] వరంగా పొందిన మహాద్రష్ట దివ్య జీవన సామ్రాజ్య సంస్థాపకుడు శ్రీ అరవిందులు. భూమి పరిణామం మానవునితో అంతం కాదని, మానవునికన్నా ఎన్నోరెట్లు మహావిజ్ఞానమూర్తి అయిన సూపర్‌మాన్ అవతరించడం తథ్యం అని, ఈ సూపర్‌మాన్ [దివ్య మానవుడు] అవతరణతో భూమి స్వరూపమే మారిపోతుందని, స్వర్గంగా భాసిల్లుతుందని ప్రబోధించిన ప్రవక్త ఆయన. ఆయన ఆవిష్కరించిన సత్యాలు ఏదో సరదాగా, ఊహించి, ఊరించడానికి చెప్పినవి కావు. ఆయన దివ్యదర్శనంలో సాక్షాత్కరించిన చిరంతన మహాసత్యాలు అవి. ఆయన చివరిసార్తిగా అన్న పలుకులు ఇవి - ''నేను మొట్టమొదటి దివ్య మానవునిగా ఈ భూమిపై అవతరిస్తాను.''

**డార్విన్:** తన అపూర్వ జీవపరిణామ సిద్ధాంతంతో ప్రపంచంలో తీవ్ర సంచలనం, మేధావులలో తుపాను సృష్టించిన ప్రజ్ఞాశాలి డార్విన్. శాస్త్రవేత్తగా పేరు తెచ్చుకొన్న డార్విన్ డిగ్రీలో మతాన్ని గూర్చి అధ్యయనం చేయడం ఆశ్చర్యం వేస్తుంది. అతనికి దైవంలో నమ్మకం ఉండటం మరీ ఆశ్చర్యం కలిగిస్తుంది. 'ప్రకృతి తనలో ఎన్నో రహస్యాలు దాచుకుంది. వాటిని మానవాళికి తెలియజెప్పడం కోసం దైవం నన్ను ఈ భూమికి పంపించింది' అని ఎంతో వినమ్రంగా చెప్పుకొన్నాడు ఆయన. మరి ఆయన రాసిన గ్రంథం Origin of Speciesలో చివరి మాటలు చూ



డండి - మానవ నేత్రాన్ని మయూరాన్ని చూసినప్పుడు నా సిద్ధాంతం తప్పేమోనని అనిపిస్తుంది.''

- యజ్ఞన్న